'లాహోర్ కుట్ర'.. విప్లవోద్యమ వీరులకు శిక్ష

స్వాతంత్ర్య సాధనలో ఎందరో వీరులు వివిధ రూపాల్లో తమ పోరాటాలను నడిపించారు. సంస్థలను స్థాపించి కార్యాచరణతో ముందుకెళ్లారు. బ్రిటిష్ వైస్రాయ్‌లను వణికించారు. ఈ క్రమంలో పోరాట యాత్రను తారా స్థాయికి తీసుకెళ్లి వీరమరణం పొంది చరిత్రలో నిలిచారు. ఆ వివరాలు సంక్షిప్తంగా..

విప్లవోద్యమం

మొదటి దశ 1897-1915

- మితవాదుల రాజ్యాంగబద్ధ పోరాటాల పట్ల విసిగి అతివాదుల ఆలోచనలకు ఆకర్షితులై కొందరు యువకులు స్వాతంత్ర్య సాధనకు విప్లవోద్యమాన్ని ఎంచుకున్నారు. దీనికి ఐరిన్ ఉగ్రవాదులు, రష్యన్ శూన్యవాదులు ఆదర్శమయ్యారు.
- తిలక్ 'బిచ్చమెత్తడం కాదు శివమెత్తాలి' అనే నినాదం కూడా వాళ్లని ఆకర్షించింది.
- ఈ విప్లవోద్యమాలు ప్రధానంగా మహారాష్ట్ర, బెంగాల్, పంజాబ్‌లో కేంద్రీకృతమయ్యాయి.

విప్లవోద్యమాల కార్యక్రమాలు

- రహస్య సంఘాలను స్థాపించడం, కరవు, అంటువ్యాధుల సమయాల్లో సామాజిక సేవ చేయడం, విదేశీ వస్తువుల బహిష్కరణ, స్వదేశీ అభిమానాన్ని ప్రచారం చేయడం, నిరంకుశంగా వ్యవహరించే అధికారులను హతమార్చడం, దోపిడీలు చేసి ఆయుధ సమీకరణ చేయడం.

పూనా హత్యలు

- 1897లో పూనా ప్లేగు వ్యాధి సందర్భంగా నికృష్టంగా వ్యవహరించిన పూనా కమిషనర్ రాండ్, లెఫ్టినెంట్ అయిరెస్టలను చాపేకర్ సోదరులు (దామోదర్, బాలకృష్ణ) హతమార్చారు. వీరికి మరణ శిక్ష విధించారు.

నాసిక్ కుట్ర కేసు

- 1904లో మహారాష్ట్రలో అభినవ భారత్ అనే విప్లవ సంస్థ స్థాపితమైంది. దీని సారథుల్లో దామోదర్ సావర్కర్, గణేష్ సావర్కర్ ముఖ్యులు.
- అభినవ భారత్ సభ్యుడైన అనంత లక్ష్మణ్ కార్కేర్ నాసిక్ జిల్లా జడ్జి జాక్సన్‌ను కాల్చి చంపాడు. ఇది నాసిక్ కుట్ర కేసుగా ప్రసిద్ధి.
- ఈ కేసులో 27 మందికి శిక్షలు పడ్డాయి. వారిలో దామోదర్ సావర్కర్‌కు యావజ్జీవ కారాగార శిక్ష విధించి అండమాన్ జైలుకు పంపించారు.

యాషే హత్య

- అయ్యర్ తిరునల్వేలి జిల్లా జడ్జి యాషేని హత్య చేశాడు. తర్వాత ఆత్మహత్య చేసుకున్నాడు.

భారత్ మాతా సొసైటీ

- పంజాబ్‌లో 1904లో జె.ఎం.ఛటర్జీ భారత్ మాతా సొసైటీ అనే విప్లవ సంస్థను స్థాపించాడు. దీనిలో లాలా హరదయాల్, అజిత్ సింగ్, సూఫీ అంబాలా ప్రసాద్ సభ్యులయ్యారు.

బెంగాల్‌లో విప్లవోద్యమం

- బంకించంద్ర ఛటర్జీ, స్వామి వివేకానంద, అరవింద ఘోష్‌ల నుంచి స్ఫూర్తి పొందింది.

అనుశీలన్ సమితి (కలకత్తా)

- కలకత్తాలో 1902లో అనుశీలన్ సమితి స్థాపితమైంది. ప్రారంభకుల్లో బరీంద్రకుమార్ ఘోష్, జతీంద్రనాథ్ బెనర్జీ, ప్రమోద్ మిట్టల్ ప్రముఖులు.
- దీన్ని ప్రోత్సహించిన వారిలో అరవింద ఘోష్, మార్గరెట్ ఎలిజబెత్ నోబుల్ ఉన్నారు.

అనుశీలన్ సమితి

- ఢాకాలో మరో అనుశీలన్ సమితి స్థాపితమైంది. దీని స్థాపకుడు పులిన్ బిహారిదాస్.

ఆత్మోన్నతి సమితి

- బిపిన్ బిహారీ గంగూలీ ఆత్మోన్నతి సమితి అనే మరో విప్లవ సంస్థను స్థాపించాడు.
- బెంగాల్ విభజన బెంగాల్‌లో విప్లవోద్యమాన్ని తీవ్రతరం చేసింది.
- సంధ్య, వందేమాతరం, యుగాంతర్ వంటి పత్రికలు ప్రచురించబడ్డాయి. వీటిల్లో బరీంద్ర కుమార్ సారథ్యంలోని యుగాంతర్ అన్ని విభాగాల్లోకి విప్లవోద్యమాన్ని తీసుకెళ్లింది.

పుల్లర్ హత్యాయత్నం

- 1906లో తూర్పు బెంగాల్ ఉప గవర్నర్ పుల్లర్‌పై బరీంద్ర కుమార్ ఘోష్, భూపేంద్రనాథ్ దత్‌లు విఫల హత్యాయత్నం చేశారు.

కింగ్స్ ఫోర్డ్ హత్యాయత్నం

- 1908లో ప్రజా వ్యతిరేకి ముజఫర్‌పూర్ (బీహార్) జడ్జి కింగ్స్ ఫోర్డ్‌పై ఖుదీరాంబోస్, ప్రఫుల్లా చాకీలు అతను ప్రయాణిస్తున్న వాహనంపై బాంబుల దాడి వల్ల కెన్నడీ మరణించాడు.
- ప్రఫుల్లా చాకీ ఆత్మహత్య చేసుకున్నాడు. కదీరాంకు మరణ శిక్ష పడింది.

అలీపూర్ కుట్ర కేసు

- బెంగాల్‌లోని అలీపూర్‌లో తూటాలు, బాంబులు తీవ్రవాద సాహిత్యం దొరకడంతో యుగాంతర్ గ్రూపునకు చెందిన 34 మందిని అరెస్ట్ చేశారు. దీనిలో బరీంద్రకుమార్ ఘోష్‌కు ద్వీపాంతరవాస శిక్ష పడగా అతని సోదరుడు అరవింద ఘోష్ నిర్దోషిగా బయటపడ్డాడు. ఇదే అలీపూర్ బాంబు కేసుగా ప్రసిద్ధి.
- అలీపూర్ కుట్ర కేసులో అరవింద్ ఘోష్ తరపున వాదించిన న్యాయవాది చిత్తరంజన్ దాస్.

టైగర్ జతిన్

- 1915, సెప్టెంబర్ 9న బాలాసోర్ (ఒడిశా)లో విప్లవకారుడు జతీంద్రనాథ్ ముఖర్జీని పోలీసులు పెద్ద సంఖ్యలో ముట్టడించినప్పుడు విరోచితంగా పోరాడి మరణించాడు. ఈయన బాఘా జతిన్ (టైగర్ జతిన్)గా ప్రసిద్ధుడు.

ఢిల్లీ కుట్ర కేసు

- 1912లో నూతన రాజధాని ఢిల్లీలోకి అధికార ప్రవేశం చేసే సందర్భంలో ఏనుగుపై ఊరేగుతున్న నాటి వైస్రాయ్ లార్డ్ 2వ హార్డింజ్‌పై (1911, డిసెంబర్ 23) రాస్ బిహారీ ఘోష్, సచిన్ సన్యాల్‌లు బాంబు విసిరారు.
- హార్డింజ్‌కు గాయాలయ్యాయి. సచిన్‌కు అండమాన్ శిక్ష పడింది.
- రాస్ బిహారీ ఘోష్ జపాన్ పారిపోయి రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్‌ను స్థాపించి చివరికి ఇండియన్ నేషనల్ ఆర్మీలో విలీనం చేశాడు. 2

విదేశాల్లో విప్లవోద్యమం

శ్యామ్‌జీ కృష్ణవర్మ

- అమెరికా, ఇంగ్లండ్ వంటి విదేశాల్లో కూడా భారత విప్లవ కార్యకలాపాలు కొనసాగాయి. వారిలో శ్యామ్‌జీ కృష్ణవర్మ ప్రముఖుడు.
- శ్యామ్‌జీ కృష్ణవర్మ 1897లో లండన్‌లో ఇండియాకు హోంరూల్ తెచ్చే ఉద్దేశంతో ఇండియా హోమ్‌రూల్ సొసైటీని స్థాపించాడు.
- దీనికోసం ఆయన లండన్‌లో ప్రారంభించిన పత్రిక ఇండియన్ సోషియాలజిస్ట్. లండన్‌లో ఇండియా హౌస్‌ను కూడా స్థాపించాడు.
- బ్రిటిష్ ప్రభుత్వం ఈయన కార్యక్రమాలను వ్యతిరేకించడంతో ఆయన పారిస్ చేరుకున్నాడు. ఫలితంగా లండన్‌లో విప్లవోద్యమ బాధ్యతలు వి.డి.సావర్కర్ (మహారాష్ట్ర వాసి) మదన్‌లాల్ డింగ్రాలు స్వీకరించారు.

మదన్‌లాల్ డింగ్రా

- 1909లో లండన్‌లోని ఇండియా ఆఫీసు అధికారి అయిన కర్జన్ విల్లీని మదన్ లాల్ డింగ్రా కాల్చి చంపాడు. అక్కడే ఉరి తీయబడ్డాడు.

మేడం కామా

- శ్యామ్‌జీ కృష్ణవర్మ అనుచరుల్లో ముఖ్యురాలు మేడం బికాజీ రుస్తుం కామా.
- ఈమె పార్శీ కుటుంబంలో జన్మించి సోషలిస్ట్ సిద్ధాంతాలకు ఆకర్షితురాలైంది.
- 1902లో దేశం విడిచి యూరప్, అమెరికాలో జీవనం కొనసాగించింది.
- ఈమె ఇంగ్లండ్‌లోని భారతీయ యువకులతో స్థాపించిన సంస్థ పారిస్ ఇండియా సొసైటీ సర్దార్ సింగ్ రాణాతో పాటు దీర్ఘకాలం పారిస్ లో ఉంది. 1907లో జర్మనీలోని స్టట్‌గట్‌లో జరిగిన ప్రపంచ సోషలిస్ట్ సమావేశానికి రాణాతో సహా హాజరై భారతదేశంలో బ్రిటిష్ దుష్టపరిపాలన మీద ఆవేశపూరితమైన ఉపన్యాసం చేసి సమావేశపు చివర ఆకుపచ్చ, పసుపు, ఎరుపు రంగుల పతాకాన్ని భారత జాతీయ పతాకంగా ఎగురవేసింది.

గదర్ ఉద్యమం

- పంజాబ్ విప్లవకారులతో అమెరికా, శాన్‌ఫ్రాన్సిస్కో కేంద్రంగా సాగిన ఉద్యమమే గదర్ ఉద్యమం. గదర్ అంటే తిరుగుబాటు.
- 1913లో సోహన్ సింగ్ భక్నా హింద్ అసోసియేషన్ ఆఫ్ అమెరికాను స్థాపించాడు. ఈ సంస్థ తలపెట్టిన వార పత్రిక పేరు గదర్ లేదా హిందుస్థాన్ గదర్.
- 1857 తిరుగుబాటు స్మృతిగా ఈ పత్రిక ఇంగ్లిష్, ఉర్దూ, మరాఠీ, గురుముఖి భాషల్లో

పోటీ పరీక్షల ప్రత్యేకం

చరిత్ర

వెలువడిన రహస్య పత్రిక విప్లవ భావాలను దేశ విదేశాల్లో విస్తృతం చేసింది.

- ఈ పత్రిక పేరుతోనే గదర్ పార్టీ ఏర్పడింది. దీని మార్గదర్శకుడు లాలా హరదయాల్.
- ఇది శాన్‌ఫ్రాన్సిస్కోలో యుగంతర్ ఆశ్రమం కేంద్రంగా తన కార్యకలాపాలను సాగించింది.
- గదర్ పార్టీ ప్రముఖులు లాలా హరదయాల్, భాయ పరమానంద్ రామచంద్ర, గదర్ పార్టీ సభ్యుల్లో ఆంధ్రుడైన దర్శి చెంచయ్య కూడా ఉన్నాడు.
- ఈ దశలోనే రాజమహేంద్ర ప్రతాప్, బర్కత్ ఉల్లాలు జర్మనీ, రష్యాల సహకారంతో కాబూల్‌లో ప్రొవిజనల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను స్థాపించారు.

విప్లవోద్యమం రెండో దశ (1922-33)

- 1922లో సహాయ నిరాకరణోద్యమం నిలిచిపోవడం, గాంధీ అహింసాయుత పద్ధతులు యువతరంలో కొందరికి నచ్చకపోవడం మొదలైన కారణాల వల్ల విప్లవోద్యమంలో రెండో దశ ప్రారంభమైంది.

హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్

- 1924లో కాన్పూర్‌లో సచిన్ సన్యాల్, జోగేష్ చంద్ర ఛటర్జీ, రామ్‌ప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర్ ఆజాద్‌తో హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ స్థాపితమైంది.
- ఈ సంస్థ సభ్యులు లక్నో-సహారన్‌పూర్ మార్గంలో కాకోరి వద్ద నడుస్తున్న రైలులో నుంచి డబ్బును కొల్లగొట్టారు. ఈ సందర్భంగా 29 మంది అరెస్ట్ అయ్యారు. ఇది కాకోరి కుట్ర కేసుగా ప్రసిద్ధి చెందింది.
- దీనితో సంబంధం ఉన్న రామ్‌ప్రసాద్ బిస్మిల్, అసఫ్ ఖుల్లాఖాన్, రోషన్ లాల్, రాజేంద్ర లహరీకి మరణ శిక్ష పడింది. క్రమంగా హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ తెరమరుగైంది.
- హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ (హెచ్ఎస్ఆర్ఏ)
- కాకోరి కుట్ర కేసులో గైర్హాజరైన చంద్రశేఖర్ ఆజాద్ సోషలిస్ట్ సిద్ధాంతాలతో ప్రభావితుడై 1928లో ఢిల్లీ ఫిరోజ్ షా కోట్లా మైదానంలో హెచ్ఎస్ఆర్ఏను స్థాపించాడు. ఇండియాలో సోషలిస్ట్ రిపబ్లిక్‌ను స్థాపించడం ఇతని ఆశయం.

శాండర్స్ హత్య

- సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం సందర్భంగా లాలా లజపతిరాయ్ మీద లాఠీచార్జి చేసి ఆయన మరణానికి కారకుడైన లాహోర్ అసిస్టెంట్ పోలీస్ సూపరింటెండెంట్ శాండర్స్‌ను హెచ్ఎస్ఆర్ఏ సభ్యులు భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, రాజ్‌గురులు లాహోర్ రైల్వే స్టేషన్లో 1928, అక్టోబర్ 30న హతమార్చారు.

లాహోర్ కుట్ర కేసు

- శాండర్స్ హత్య తర్వాత హెచ్ఎస్ఆర్ఏ సభ్యులు ప్రవాసంలోకి వెళ్లిపోయారు. అయితే వారి ఆచూకీ కోసం పోలీసులు అమాయక ప్రజలను హింసిస్తుండటంతో ప్రభుత్వ దృష్టిని మళ్లించడానికి, భగత్‌సింగ్, బత్‌కేశ్వర్ దత్‌లు 1929, ఏప్రిల్ 8న లాహోర్‌లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ మీద రెండు నాటు (పొగ) బాంబులు విసిరారు.
- అప్పటికి సరిగ్గా అసెంబ్లీ పబ్లిక్ సేఫ్టీ బిల్‌ను, ట్రేడ్ డిస్‌ప్యుట్స్ బిల్‌ను గురించి చర్చిస్తోంది. వీరిద్దరు పట్టుబడి అరెస్ట్ అయ్యారు.

జతిన్‌దాస్ ఆత్మార్పణ

- జైలులో స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నందుకు నిర్బంధించిన వారిని సాధారణ నేరస్థుల మాదిరిగా కాకుండా రాజకీయ నేరస్థుల వలే చూడాలని కోరుతూ నిరాహార దీక్షలు చేశారు.
- 64 రోజుల నిరాహార దీక్ష తర్వాత జతిన్‌దాస్ 1929, సెప్టెంబర్ 29న అమరుడయ్యాడు.

భగత్‌సింగ్‌కు మరణ శిక్ష

- లాహోర్ కుట్ర కేసుకు సంబంధించిన భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుకు 1931, మార్చి 23న లాహోర్‌లో మరణశిక్ష అమలు చేశారు.

చంద్రశేఖర్ ఆజాద్ మరణం

- కాకోరి కుట్ర కేసులో, లాహోర్ కుట్ర కేసులోనూ నిందితుడిగా ఉండి తప్పించుకున్న చంద్రశేఖర్ ఆజాద్, యశ్‌పాల్‌తో కలిసి లార్డ్ ఇర్విన్ ప్రయాణించే రైలును పేల్చివేయాలని విఫలయత్నం చేశాడు. 1931, ఫిబ్రవరి 27న అలహాబాద్‌లోని ఆల్ఫ్రెడ్ పార్క్ వద్ద పోలీసులు చుట్టుముట్టినప్పుడు వీరోచితంగా పోరాడి వీరమరణం పొందాడు.

ఇండియన్ రిపబ్లికన్ ఆర్మీ

- బెంగాల్ ఇండియన్ రిపబ్లికన్ ఆర్మీ లేదా హిందుస్థాన్ రిపబ్లికన్ ఆర్మీ స్థాపకుడు సూర్య సేన్. జాతీయ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేరి మాస్టర్ దా అని పిలిపించుకున్నాడు.
- సూర్యసేన్ చిట్టగాంగ్ ఆయుధాగారాన్ని దోచుకుని పట్టుబడి 1933లో ఉరిశిక్షకు గురయ్యాడు.

ఇతర విప్లవకారులు

- 1931, డిసెంబర్‌లో ఇద్దరు బాలికలు కొమిల్లా (బెంగాల్) జిల్లా జడ్జిని కాల్చి చంపారు.
- కలకత్తా విశ్వవిద్యాలయ పట్టభద్రురాలైన బీనాదాస్ స్నాతకోత్సవ సమయంలో పట్టా పుచ్చుకుంటూ బెంగాల్ గవర్నర్‌ను కాల్చి చంపింది.
- 1932లో ప్రీతి లత వడయార్ అనే విప్లవకారిణి చిట్టగాంగ్‌లోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌పై దాడి చేసి పోలీసులకు చిక్కకుండా ఆత్మహత్య చేసుకుంది.
- 1933 తర్వాత విప్లవోద్యమం బలహీనపడింది. విప్లవ భావాలు కలవాళ్లు క్రమంగా వామపక్ష పార్టీల్లో చేరిపోయారు.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

రైల్వేలో 32,000 పోస్టులు..

దేశవ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో గ్రూప్ డీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 32,000
- **పోస్టులు:** గ్రూప్ డీ (లెవల్-1)- పాయింట్స్‌మన్, అసిస్టెంట్, ట్రాక్ మెయింటెనర్, అసిస్టెంట్ లోకో షెడ్ తదితరాలు
- **అర్హతలు:** పదోతరగతి, సంబంధిత ట్రేడులో ఐటీఐ, నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో జనవరి 23 నుంచి
- **చివరితేదీ:** ఫిబ్రవరి 22
- **వెబ్‌సైట్:** https://indianrailways.gov.in

యూకో బ్యాంక్‌లో...

యూకో బ్యాంక్‌లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 68
- **పోస్టులు:** స్పెషలిస్ట్ ఆఫీసర్
- **విభాగాలు:** ఫైర్ సేఫ్టీ, రిస్క్, ఐటీ, సీఏ, ఎకనామిస్ట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 20
- **వెబ్‌సైట్:** https://ucobank.com

రైట్స్ లిమిటెడ్‌లో..

ప్రభుత్వ రంగ సంస్థ రైట్స్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 67
- **పోస్టులు:** రెసిడెంట్ ఇంజినీర్, అసిస్టెంట్ ఇంజినీర్, సైట్ ఇంజినీర్, ల్యాబ్ టెక్నీషియన్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 9
- **వెబ్‌సైట్:** www.rites.com

పోటీ పరీక్షల ప్రత్యేకం

- కరెంట్ అఫైర్స్, అర్థమెటిక్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

భారతదేశంలో అతిపెద్ద గుహాలయ చైత్యం ఏది?

పోటీ పరీక్షల ప్రత్యేకం

తెలంగాణ చరిత్ర -సంస్కృతి

శాతవాహనులు

1. శాతవాహనుల చారిత్రక ఆధారాలకు సంబంధించి కింది వాటిలో సరికాని దాన్ని గుర్తించండి.
1) రోమన్ చక్రవర్తులైన ఆగస్టస్, సీజర్, టైబీరియస్ నాణేలు పెద్దపల్లి జిల్లా పెద్ద బంకూరులో లభించాయి
2) ధూళికట్టలో టైబీరియస్ కైజర్ చిహ్నంలోని రోమన్ సెస్టెర్టిస్‌తో చేసిన కంఠహారం దొరికింది
3) కొండాపూర్‌ను శాతవాహనుల టంకశాల నగరం అని మల్లంపల్లి సోమశేఖర శర్మ వ్యాఖ్యానించారు
4) కోటిలింగాల సమీపంలోని మునుల గుట్టపై జైనుల శిలాచ్ఛాదాలను కనుక్కున్నారు

2. హాలుడు రాసిన గాథాసప్తశతిలోని ప్రధాన అంశాలు ఏమిటి?
ఎ. ప్రేమ, విరహం వంటి అంశాలు ఈ గ్రంథంలో ప్రధానంగా చర్చించారు
బి. గ్రామీణ జీవితం, పట్టణ జీవితం, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాల వంటి అనేక అంశాలు ఈ గ్రంథంలో ప్రతిబింబిస్తాయి
సి. ఈ గ్రంథంలో స్త్రీల పాత్రను గురించి వివరించారు. నాటి సమాజంలో స్త్రీల స్థితిగతులు, వారి ఆశయాలు, ఆకాంక్షల వంటి అంశాలు ఈ గ్రంథంలో కనిపిస్తాయి
డి. ధర్మం, నీతి, మంచి చెడుల గురించి ఈ గ్రంథంలో చర్చించారు
1) ఎ, బి 2) ఎ, డి
3) ఎ, బి, సి 4) పైవన్నీ సరైనవే

3. కింది వాటిని జతపరచండి.

ఎ. మ్యాకధోని శాసనం	1. గౌతమీ బాలశ్రీ
బి. నానాఘాట్ శాసనం	2. రుద్ర దాముడు
సి. జునాగఢ్/గిర్నార్ శాసనం	3. నాగానిక
డి. నాసిక్ శాసనం	4. మూడో పులోమావి

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-3, బి-1, సి-2, డి-4
3) ఎ-3, బి-2, సి-4, డి-1 4) ఎ-4, బి-3, సి-2, డి-1

4. కింది వ్యాఖ్యలను పరిగణించి సరైనవి గుర్తించండి.
ఎ. మొదటి శాతకర్ణి కాలంలో శాతవాహన రాజ్యంలోని మూషిక నగరంపై కళింగరాజు ఖారవేళుడు దండయాత్ర చేశాడు
బి. మొదటి శాతకర్ణి హాతిగుంఫా శాసనాన్ని వేయించాడు
సి. కుంతల శాతకర్ణి సాంచి స్థూపానికి దక్షిణ తోరణాన్ని నిర్మించాడు
డి. మొదటి శాతకర్ణికి దక్షిణాపథ పతి అనే బిరుదు ఉంది
1) ఎ, బి 2) బి, సి
3) బి, సి, డి 4) ఎ, డి

5. శాతవాహనుల కాలంనాటి ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. భూమిశిస్తు పండిన పంటలో 1/6 వంతు ఉండేది
బి. పన్నును ధన, ధాన్య రూపంలో వసూలు చేసేవారు
సి. దాని రూపంలో వసూలు చేసే పన్నును ధేయ అనేవారు
డి. చేతివృత్తులపై విధించే పన్ను శుల్క
ఇ. నీటిని తోడే పరికరాన్ని హరిత్తగడియ అనేవారు
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, ఇ
3) ఎ, బి, డి, ఇ 4) ఎ, బి, సి, ఇ

6. శాతవాహనుల కాలంలోని శ్రేణులను జతపరచండి.

ఎ. సేల వధికులు	1. వడ్రంగులు
బి. అవేసినులు	2. నేత పనివారు
సి. వధికులు	3. చేతివృత్తుల వారు
డి. కొలికశ్రేణి	4. నూనె తీసేవారు
	5. రాతి పనివారు

1) ఎ-5, బి-3, సి-1, డి-2
2) ఎ-3, బి-1, సి-2, డి-4
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

7. శాతవాహనుల కాలం నాటి ప్రముఖ జైన కేంద్రాలకు సంబంధించి సరైనది గుర్తించండి.
ఎ. వేములవాడ బి. కొలనుపాక
సి. మునులగట్టు డి. పొట్ల చెరువు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి, డి 4) బి, సి, డి

8. కింది వాక్యాల్లో సరికానిది గుర్తించండి.
ఎ. భారతదేశ చరిత్రలో మొదటి పూర్తి వికసిత చిత్రలేఖనం అజంతా శిల్పాల్లో కనిపిస్తుంది
బి. ప్రపంచంలో అతిపెద్ద స్థూపం ఆంధ్రాలో ఉంది
సి. అజంతా గుహల్లోని 9, 10వ సంఖ్యల గుహల్లోని వర్ణ చిత్రాల శాతవాహనుల కాలం నాటివి
డి. శాతవాహనుల కాలంనాటి అద్భుత శిల్పం త్రిశూలధారి శివుడు గుడిమల్లంలో ఉంది
1) బి 2) ఎ, సి
3) సి, డి 4) సి

9. కింది వాటిలో సరైనది జతపరచండి.

ఎ. శాతవాహనులు ద్రావిడులు	1. ఆర్ ఎస్ శర్మ
బి. శాతవాహనులు ఆర్యులు	2. మెగస్థనీస్
సి. ఇండికా గ్రంథం	3. సోమదేవ సూరి
డి. కథా సరిత్సాగరం	4. బీఎస్ఎల్ హనుమంతరావు
	5. వీఎస్ సుక్తాంకర్

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-3, బి-1, సి-2, డి-4
3) ఎ-1, బి-4, సి-2, డి-3 4) ఎ-4, బి-3, సి-2, డి-1

10. కింది వాక్యాలను పరిగణించి సరైనవి గుర్తించండి.
ఎ. మొదటి శాతకర్ణి భార్య నాగనిక నాసిక్ శాసనాన్ని వేయించింది
బి. శాతవాహనుల్లో శాసనాన్ని వేయించిన మొదటి రాజు మొదటి శాతకర్ణి
సి. మొదటి శాతకర్ణి నాణేలపై ఏనుగు గుర్తు, ఉజ్జయిని పట్టణం కనిపిస్తాయి
డి. శాతవాహన రాజు శ్రీముఖునికి సంబంధించి ఎనిమిది నాణేలు కోటిలింగాల్లో లభించాయి
1) సి, డి 2) ఎ, బి
3) సి 4) పైవన్నీ సరైనవే

11. శాతవాహనుల జన్మస్థల వివాదాలను జతపరచండి.

ఎ. తెలంగాణ వాదం	1. వీఎస్ సుక్తాంకర్
బి. మహారాష్ట్ర వాదం	2. వీవీ మిరాశి
సి. కర్ణాటక వాదం	3. శ్రీనివాస అయ్యంగార్
డి. విదర్భ వాదం	4. పీవీ పరబ్రహ్మ శాస్త్రి

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-3, బి-1, సి-2, డి-4
3) ఎ-3, బి-2, సి-4, డి-1 4) ఎ-4, బి-3, సి-1, డి-2

12. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. శాతవాహన రాజ్యంలో 'పూజ్' అనే ఉక్కు తయారయ్యేది
బి. శాతవాహనుల కాలంలో విదేశీయులతో వ్యాపారం జరగలేదు
సి. శాతవాహనుల కాలంలో వర్ధక సంఘాలను శ్రేణులు అనేవారు
డి. కోటిలింగాల్లో స్వర్ణకారుల కొలిమి బయటపడింది
1) ఎ, బి 2) బి, సి
3) బి, సి, డి 4) ఎ, సి, డి

13. జతపరచండి.
ఎ. అస్మక 1. సంగారెడ్డి జిల్లా
బి. కోటిలింగాల 2. పెద్దపల్లి జిల్లా
సి. కొండాపూర్ 3. నిజామాబాద్ జిల్లా
డి. ధూళికట్ట, పెద్ద బంకూర్ 4. జగిత్యాల జిల్లా
1) ఎ-3, బి-4, సి-1, డి-2
2) ఎ-3, బి-1, సి-2, డి-4
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-1, డి-2

14. సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.
ఎ. శాతవాహనులను పురాణాలు ఆంధ్ర భృత్యులు అని పేర్కొన్నాయి
బి. ఇసుక రాతి స్తంభంపై బ్రాహ్మీ లిపిలో నాగగోపి నికయ అని రాసిన శాసన ఆధారం కోటి లింగాల్లో లభించింది
1) ఎ, బి 2) బి
3) సి 4) ఎ, బి కావు

15. కింది వాక్యాలను పరిగణించండి.
ఎ. ప్రాకృత భాష స్థానంలో సంస్కృత భాషను అధికార భాషగా మార్చు చేసినది కుంతల శాతకర్ణి
బి. హాలుడు ప్రముఖ గ్రంథం హరచరిత్ర
సి. తెలంగాణ మొదటి లిఖిత కవిరాజుగా పేరుపొందింది హాలుడు
డి. దేశంలో మొదటిసారి భూదానాలు చేసిన రాజు మొదటి శాతకర్ణి
1) ఎ, బి 2) బి
3) ఎ 4) సి, డి

16. జతపరచండి.
ఎ. వాత్సాయనుడు 1. కాతంత్ర వ్యాకరణం
బి. సోమదేవుడు 2. న్యాయ భాష్యం
సి. శర్వ వర్మ 3. బృహత్కథ
డి. గుణాఢ్యుడు 4. కథా సరిత్సాగరం
5. బృహత్ మంజరి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-1, సి-2, డి-4
3) ఎ-2, బి-4, సి-1, డి-3
4) ఎ-4, బి-3, సి-2, డి-1

17. శాతవాహనుల కాలంనాటి సామాజిక పరిస్థితులకు సంబంధించి కింది వాటిలో సరైనది గుర్తించండి.
ఎ. మహిళలకు పూర్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఉన్నాయి, ఆస్తి హక్కు కూడా కల్పించారు
బి. వీరి కాలంలో బానిస వ్యవస్థ ఉండేది
సి. శాతవాహనుల కాలంలో పితృస్వామిక కుటుంబ వ్యవస్థ ఉంది
డి. వీరి కాలంలో వర్ణ వ్యవస్థ లేదు
ఇ. వీరి కాలంలో బహుభార్యత్వం సతి సహగమనం వంటి సామాజిక దురాచారాలు లేవు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) సి, డి, ఇ

18. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. దేశంలో అతిపెద్ద గుహాలయ చైత్యం గుంటుపల్లి
బి. తెలుగు భాషలో మొదటి పదం నాగబు
సి. శాతవాహనుల కాలంనాటి శ్వేత గజ జాతక కథ చిత్రం అజంతా శిల్పాల్లోని పదో గుహలో ఉంది
డి. గౌతమ బుద్ధుని పాదముద్రలపై ఐదు శిరస్సులు ఉన్న నాగముచిలిందుడి శిల్పం ఉన్న బౌద్ధ ధూళి కట్టలో లభించింది
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి, డి 4) సి, డి

19. ఆచార్య నాగార్జునుడు మహాయాన బౌద్ధంలో ప్రారంభించిన రెండు కొత్త తత్వాలను ఎంపిక చేయండి.
ఎ. అనేకాంతవాదం బి. శూన్యవాదం
సి. మాధ్యమిక వాదం డి. శ్వాద వాదం
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) ఎ, బి, సి, డి

20. కింది వాటిలో సరికానిది గుర్తించండి.
1) శాతవాహనుల కాలంనాటి ప్రసిద్ధ దిగంబర జైనమతాచార్యుడు కొండకుందాచార్యుడు
2) శాతవాహనుల కాలంనాటి బుద్ధుని పాదాలు, ధర్మచక్రం ఫణిగిరిలో లభించాయి
3) శాతవాహనుల కాలంలో పొట్ల చెరువు ప్రముఖ జైనక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది
4) శాతవాహనుల కాలంలో స్త్రీ, పురుషులు ధరించే తలపాగాను ఉష్ణీయం అనేవారు

21. కింది వాటిని జతపరచండి.
ఎ. కన్హేరి 1. బౌద్ధ చైత్యం
బి. నేలకొండపల్లి 2. జైన కేంద్రం
సి. కొలనుపాక 3. బౌద్ధ స్థూపం
డి. అలంపూర్ 4. హిందూ దేవాలయం
1) ఎ-1, బి-3, సి-2, డి-4
2) ఎ-3, బి-1, సి-2, డి-4
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

22. కింది వాటిని జతపరచండి.

ఎ. సెలవధికులు	1. లోహాలు చేసేవారు
బి. గంధికులు	2. రాతి కట్టడాలు నిర్మించేవారు
సి. కమ్మరులు	3. సుగంధం తయారు చేసేవారు
డి. మణికారులు	4. నగలు చేసేవార